# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 43 శనివారం | 05 ఆగస్టు 2023 | పేజీలు : 06 | వెల రూ. 5




## ఘనంగా నన్నపనేని జన్మదిన వేడుకలు

భద్రకాళి, వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

అసెంబ్లీ ప్రాంగణంలో కేటీఆర్ ఆశీర్వాదం

6లో



# వీరెక్కడ..?

ఎమ్మెల్సీల జాడేది..

సమస్యలపై పట్టింపేదీ?

జనం గోడు పట్టని నేతలు

వరదలతో అతలాకుతలమైనా పరామర్శలు కరువు

మండలిలోనూ వీరి గళం అంతంత మాత్రమే..

అధినేత మెప్పు కోసమే ప్రతిపక్షాలపై కామెంట్స్

సత్యవతి, కడియం, పోచంపల్లి, మధుసూదనాచారి మాత్రమే ప్రజల్లోకి..

శాసన మండలికి ప్రాతినిధ్యం వహిస్తున్న నేతలు.. ప్రస్తుతం ప్రజా క్షేత్రంలో కనిపించడం లేదు. అత్యవసర సమస్యలపై గళమెత్తాల్సిన వీరు పత్తా లేకుండా పోయారు. ఎంతసేపటికి వారి స్వప్రయోజనాలే తప్ప.. ప్రజల గోడు పట్టించుకోవడం లేదు. కేవలం కాంట్రాక్టులు, వ్యాపారాలు, రియల్ దందాలు, సెటిల్‌మెంట్లకే పరిమితమయ్యారు. ప్రజా సమస్యలను గాలికి వదిలిన వీరు హైదరాబాద్‌లో మంతనాలు చేస్తూ .. ఎమ్మెల్యే టిక్కెట్ల కోసం కుట్రలు చేస్తున్నారు. భారీ వరదలతో జనం అతలాకుతలమైనా.. కనీసం బాధితులను పలకరించిన పాపనపోలేదు. మేధావులుగా చెప్పుకునే వీరికి సొంత ప్రయోజనాలు తప్పితే వారికి కేటాయించిన నిధులతో ప్రజోపయోగ పనులు చేద్దామన్న ధ్యాసే లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

2లో..

## నిండు నూరేళ్లు జీవించాలి

పూజారి విజయ్‌ని ఆశీర్వదించిన మిత్రబృందం

ఘనంగా జన్మదిన వేడుకలు



2లో

## వరద బాధితులకు ఆపన్నహస్తం

పెరిక సంక్షేమ సమితి ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ

వెంకటేశ్వర పల్లి గ్రామాన్ని ప్రభుత్వం ఆదుకోవాలంటూ విన్నపం

3లో..





2లో

## తనిఖీలు మరింత లోతుగా ఉండాలి

సీపీ ఏవీ రంగనాథ్

ఆటో కన్సల్టెన్సీల్లో తనిఖీలు

# వీరెక్కడ..!



**ఎమ్మెల్సీల జాడేది.. సమస్యలపై పట్టింపేదీ?**

**జనం గోడు పట్టని నేతలు**

**వరదలతో అతలాకుతలమైనా పరామర్శలు కరువు**

**మండలిలోనూ వీరి గళం అంతంత మాత్రమే..**

**అధినేత మెప్పు కోసమే ప్రతిపక్షాలపై కామెంట్స్**

**సత్యవతి, కడియం, పోచంపల్లి, మధుసూదనాచారి మాత్రమే ప్రజల్లోకి..**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** ప్రజా సమస్యలపై అవగాహన, వాటి పరిష్కారంపై కొద్దో గొప్పో అవగాహన ఉన్న వారినే మేధావులుగా గుర్తించి పెద్దల సభకు పంపుతారు. కాని ప్రస్తుతం ఉన్న చాలా మంది ఎమ్మెల్సీలు ప్రజలతో ఎలాంటి సంబంధాలు లేనట్టే వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రజల్లో పలుకుబడి లేని వీరికి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ అనవసరంగా అధిక ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. ప్రజలకు, పాలకులకు వారధులుగా ఉండాల్సిన వీరు తప్పించుకు తిరగడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. రాష్ట్ర రాజధానిలో మంత్రులు, ముఖ్య నేతలు నిర్వహించే ప్రెస్ మీట్లలో వారి పక్కన కూర్చొని ఊదరగొట్టడం.. జిల్లా పర్యటనకు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, కవిత, పోచంపల్లి శ్రీనివాస్ లాంటి నేతలు వచ్చినప్పుడు బొకేలు ఇవ్వడానికి, శాలువాలు కప్పడానికి మాత్రం పోటీ పడుతుంటారన్న ప్రచారం సాగుతోంది. కానీ, ప్రజలకు ఏం కావాలి.? వారెం కోరుకుంటున్నారు.? అనేది వారికి అవసరం లేదు. పోనీ శాసనమండలిలోనైనా ప్రజల సమస్యలపై గళమెత్తుతారంటే.. అదీ ఉండదు. అధినేత కేసీఆర్, మంత్రి కేటీఆర్ మెప్పు కోసం మీడియా ముందు ప్రత్యక్షమై ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోయడంలో ముందుంటున్న వీరు.. లోకల్ ఎమ్మెల్యేలు తమని నియోజకవర్గాల్లో అడుగుపెట్టనివ్వడం లేదన్న సాకు చూపుతూ తప్పించుకు తిరుగుతున్నారు.

### ఉమ్మడి జిల్లాలో ఎనిమిది మంది..

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో ఎనిమిది మంది ఎమ్మెల్సీలున్నారు. వీరిలో ముగ్గురు, నలుగురు మినహా మిగతావారికి ప్రజల్లో పలుకుబడి లేదు.. పట్టులేదు. ప్రజలకు ఆపదొస్తే ఆదుకోవాలన్న ద్యాస కూడా లేదు. వీరి ప్రవర్తన, వ్యవహరి శైలిని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్సీల్లో సత్యవతి రాథోడ్ మంత్రిగా, బండా ప్రకాశ్ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ గా, పల్లా రాజేశ్వర్ రెడ్డి రైతు బంధు సమితి చైర్మన్ గా పనిచేస్తున్నారు. తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజ్ సారయ్య, సిరికొండ మధుసూదనాచారి, కడియం శ్రీహరి ఎమ్మెల్సీతోపాటు బీఆర్ఎస్ పార్టీలో వివిధ హోదాల్లో కొనసాగుతున్నారు. రామప్ప దేవాలయానికి యూనిస్కో గుర్తింపు తేవడానికి పోచంపల్లి విశేష కృషి చేశారు. వేయి స్తంభాల దేవాలయ పునరుద్ధరణకు పాటుపడుతున్నారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారి భూపాలపల్లి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్నారు. మంత్రి సత్యవతి రోథోడ్, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి ప్రజల మధ్య ఉండేందుకు ఆరాట పడుతున్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి హైదరాబాద్ కే పరిమితమై కేసీఆర్, కేటీఆర్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రెస్ మీట్లలో కనిపిస్తూ ఉనికిని చాటుకుంటున్నారు. తక్కళ్లపల్లి రవీందర్ రావు మానుకోట, బస్వారాజు సారయ్య వరంగల్ జిల్లాలో ఉన్నారా లేరా అన్నట్లుగా వీరి వ్యవహార శైలీ కొనసాగుతోంది.

### అసెంబ్లీ టిక్కెట్ల కోసం పోటాపోటీ..

ప్రస్తుతం వీరంతా ఎమ్మెల్సీలుగా శాసన మండలిలో ప్రాతినిధ్యం వహిస్తున్నా.. వచ్చె అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. తమకు పట్టున్న నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తున్నారు. అధినేత కేసీఆర్ ను కలిసి టిక్కెట్ అడిగేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. హైదరాబాద్ లో మకాం వేసి స్థానిక ఎమ్మెల్యేలపై లేనిపోని ఆరోపణలు చేస్తూ కేసీఆర్, కేటీఆర్ కు ఫిర్యాదు చేస్తున్నారు. అంతేకాదు, కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒకరిపై మరొకరు బహిరంగంగానే ఆరోపణలు చేసుకుంటున్నారు. పార్టీ అంతర్గత సమావేశాల్లో, అభివృద్ధి కార్యక్రమాల్లోనూ ఇరు వర్గాల మధ్య ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. బహిరంగ వేదికలపైనా మైకులు లాక్కోవడం, దూషణ భూషణలకు దిగుతూనే ఉన్నారు. పార్టీ అధిష్ఠానం ఇరువురిని పిలిచి మందలించినా.. సమన్వయంతో పనిచేయాలని సూచించినా.. వారిలో మాత్రం మార్పు రావడం లేదు. ఉమ్మడి జిల్లా నుంచి ఎనిమిది మంది ఎమ్మెల్సీలుగా కొనసాగుతున్నా.. వీరిలో సగం మందికి నిధులు, విధులపై అవగాహన లేదన్న ప్రచారం సాగుతోంది. వచ్చిన నిధులతో తమ అనుచరులు చేపట్టే ప్రజోపయోగం లేని పనులకు కేటాయిస్తూ ప్రజల్లో అబాసుపాలవుతున్నారు.

# తనిఖీలు మరింత లోతుగా ఉండాలి

## సీపీ ఏవీ రంగనాథ్

## ఆటో కన్సల్టెన్సీల్లో తనిఖీలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వాహన తనిఖీలు చేస్తున్నపుడు మరింత లోతుగా సమాచారాన్ని సేకరించాలని అప్పడే చోరీలకు గురైన వాహనాలను గుర్తించడం సులభతరమవుతుందని వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్ సూచించారు. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు చేపట్టే వాహన తనిఖీల తీరును శుక్రవారం రాత్రి ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మట్టేవాడ పోలీస్ స్టేషన్ వద్ద స్థానిక పోలీసులు చెపట్టిన వాహన తనిఖీలో కమిషనర్ స్వయంగా పాల్గొని వాహన తనిఖీ చేపట్టారు. వాహన రిజిస్ట్రేషన్ నంబర్, చాసెస్ నంబర్ ఆధారంగా తెలంగాణ పోలీస్ యాప్ వినియోగించుకొని వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు. తనిఖీ సమయాల్లో కేవలం ట్రాఫిక్ చాలాన్లపైనే కాకుండా మరింత లోతుగా వరిశీలించాలన్నారు. తద్వారా చోరీలను గురైన వాహనాలను గుర్తించడం సులభమవుతుందన్నారు.

### ఆటో కన్సల్టెన్సీల్లో తనిఖీలు..

హనుకొండలోని అలంకార్ టాకీస్ జంక్షన్ ప్రాంతంలోని ఆటో కన్సల్టెన్సీల్లో వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కన్సల్టెన్సీల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న సెకండ్ హ్యాండ్ ద్విచక్ర వాహనాలకు సంబంధించిన పత్రాలను ఆయన పరిశీలించారు. ముఖ్యంగా సెకండ్ హ్యాండ్ వాహనాలు విక్రయ సమయాల్లో ఆటో కన్సల్టెన్సీల యాజమాన్యం తీసుకునే జాగ్రత్తలపై అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో వరంగల్ ట్రాఫిక్ ఏసీపీలు బోనాల కిషన్, భోగరాజు, మాట్టేవాడ, హనుమకొండ ఇన్స్ స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, కరుణాకర్, హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి, వరంగల్ ట్రాఫిక్ ఎస్.ఐ శ్రావణ్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిండు నూరేళ్లు జీవించాలి

**పూజారి విజయ్‌ని ఆశీర్వదించిన మిత్రబృందం**

**ఘనంగా జన్మదిన వేడుకలు**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక జేఎన్ఎస్ స్టేడియంలో శనివారం పూజారి విజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ జర్నలిస్ట్, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి మాట్లాడుతూ విజయ్ చిన్నప్పటినుంచి కష్టపడి ఉన్నత స్థితికి ఎదిగాడన్నారు. అందరితో కలిసి మెలిసి ఉంటూ ఎదుటివారికి తనవంతు సహకారం అందించే వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. జీవితంలో మరింత ఉన్నత స్థితికి ఎదగాలని దీవించారు. నిండు నూరేళ్లు, అష్ట ఐశ్వర్యాలు, సంపూర్ణ ఆరోగ్యంతో పూజారి విజయ్ జీవించాలని మిత్రబృందం ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ విజయ్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కట్ల శ్రీను, పి.విజయ్, విక్రమ్ రెడ్డి, తిరుపతి, రాజు ప్రసాద్, అరుణ్ కుమార్, సంతోష్, మనోజ్ కుమార్, సురభి కిరణ్, కోమాకుల మధు, కోచ్ రమేష్, రాజు, కృష్ణ, రాజిరెడ్డి, శశి, రాజు, సంపత్, వేణు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు రూ.1,68,896 చెల్లించాలి

## అదనపు కలెక్టర్ మహేందర్‌జీకి వినతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర సమితి 2018 ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగ యువతకు ప్రతి నెల రూ.3,016 నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ మోసం చేసిందని భారతీయ జనతా పార్టీ యువమోర్చ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తీగల భరత్ గౌడ్ ఆరోపించారు. ప్రభుత్వం ప్రకటించినట్లు 2018నుంచి ఇప్పటివరకు 56 నెలలపాటు ఒక్కో నిరుద్యోగికి మొత్తం రూ.1,68,896 వెంటనే చెల్లించాలని కోరుతూ శనివారం హనుమకొండ అదనపు కలెక్టర్ మహేందర్ జీకి వినతి పత్రం అందజేశారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదన్నారు. యువత ప్రాణత్యాగాలతో సిద్ధించిన ప్రత్యేక తెలంగాణలో నిరుద్యోగులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి పవన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్ల శ్యామ్, ఉపాధ్యక్షులు నిఖిల్ చోప్రా, ఆత్మకూరు మండల అధ్యక్షులు ప్రదీప్, శయంపేట మండల అధ్యక్షులు లాడే శివ, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీకాంత్, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# యాచకులకు దుప్పట్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా వరదలు సంభవించి ఎంతో మంది నిరాశ్రయులు కావడంతో స్పందించిన గోల్డేన్ ఓక్ పాఠశాల ఉపాధ్యాయులు, విధ్యార్థులు శనివారం భద్రకాళి గుడి, కాపువాడ ఏరియాల్లో నివాసముండే ప్రజలు, యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు సేవా భావంతో చేసిన ఈ కార్యక్రమాన్ని పలువురు కొనియాడారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన యువత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో శనివారం పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 4,8,10 డివిజన్ లకు చెందిన 50 మంది యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు జంగా రాఘవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తానే ప్రజలకు న్యాయం జరగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్టం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కడుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రేపల్లె శ్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై.భాస్కర్, హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, స్టేట్ ఓబీసీసెల్ కోఆర్డినేటర్ సందుపట్ల ధనరాజ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిపాక గణేష్ కుమార్, కంటెస్ట్ కార్పొరేటర్ సంధ్యల విజయ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల విద్య సాగర్, 51వ డివిజన్ శ్రీనివాస్ రెడ్డి, 29వ డివిజన్ బ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారులను ఆదరించాలి : ఎంపీపీ పున్నం లక్ష్మీ



**వరంగల్ వాయిస్, రేగొండ :** ప్రభుత్వ ఉద్యోగాలకు ఆశ పడకుండా శ్వశక్తితో ఎదుగుతున్న వారిని ఆదరించి ఆదుకోవాలని ఎంపీపీ పున్నం లక్ష్మి-రవి కోరారు. శనివారం రేగొండ మండల కేంద్రంలో రేగొండ-చిట్యాల ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన బిర్యానీ సెంటర్ ను ఆమె ప్రారంభించారు. ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలకోసం ఎదురు చూడకుండా చిరు వ్యాపారాలను ప్రారంభిస్తున్నారని వారికి ప్రజలు అండగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పైసి బిర్యానీ సెంటర్ యజమాని రాకేష్, ఎంపీటీసీ మైస సుమలత, భిక్షపతి, యూత్ నాయకులు బింగీ భిక్షపతి, రూపురెడ్డి లింగారెడ్డి, సిలువేరు సంపత్, బండి రమేష్ గౌడ్, కొమ్ము రాజు, కొమురయ్య, పాణి, గోగుల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** ధర్మసాగర్ మండల కేంద్రం పరిధిలోని నారాయణగిరి గ్రామంలో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ధర్మసాగర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గ్రామ సర్పంచ్ కర్ర సామిరెడ్డి 3,5 అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలు, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ప్రకటించారు.

# వరద బాధితులకు ఆపన్నహస్తం

**పెరిక సంక్షేమ సమితి ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ**

**వెంకటేశ్వర పల్లి గ్రామాన్ని ప్రభుత్వం ఆదుకోవాలంటూ విన్నపం**



**వరంగల్ వాయిస్, వెంకటేశ్వరపల్లి :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, దానితో వచ్చిన వరదల్లో భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెంకటేశ్వర పల్లి గ్రామం పూర్తిగా మునిగిపోయింది. ఈ గ్రామంలో ఎక్కువ శాతం మంది పెరిక కులస్తులే ఉన్నారు. దీంతో భూపాలపల్లి జిల్లా పెరిక సంక్షేమ సంఘం అధ్యక్షులు సూరం రవీందర్ ధ్వారా సమాచారం అందుకున్న రాష్ట్ర పెరిక సంఘం నాయకులు, పెరిక కుల సంక్షేమ సమితి నాయకులు శనివారం ఉదయం హైదరాబాదు నుంచి నేరుగా వెంకటేశ్వర పల్లికి చేరుకున్నారు. గ్రామమంతా కలియతిరిగి అందరితో మాట్లాడారు. జరిగిన నష్టాన్ని కళ్లారా చూశారు. తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఐదు కిలోల మంచి నూనె, రెండు బ్లాంకెట్లు, ఒక చెద్దరు, ఒక చీర, పప్పులు, ఉప్పు, చింతపండు, సబ్బులు, చక్కెర, టీ పొడి తదితర వంట సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల సంక్షేమ సమితి గౌరవాధ్యక్షులు గటిక విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వలిశెట్టి లక్ష్మీ శేఖర్, పెరిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు శ్రీరామ్ దయానంద్, మాజీ గౌరవ అధ్యక్షులు చుంచు ఉషన్న, పెరిక సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కీతా విజయ్ కుమార్, హైదరాబాద్ అసోసియేట్ అధ్యక్షులు దొంగరి శంకర్, భవన నిర్మాణ కమిటీ వ్యవస్థాపక సభ్యులు కుంచాల శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు రామినేని రవీందర్, అధ్యక్షుడు సూరం రవీందర్, ప్రధాన కార్యదర్శి కారుకూరి నారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు నలిమెల సదయ్య, కోశాధికారి ముద్దసాని కిరణ్ , వరంగల్ జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు డాక్టర్ చింతం ప్రవీణ్, జనగామ జిల్లా పెఠిక సంఘం అధ్యక్షులు ముత్తినేని వెంకటరమణ, వరంగల్ జిల్లా మహిళా నాయకురాలు దిడ్డి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెరిక సంఘం నాయకులు మాట్లాడుతూ వెంకటేశ్వర పల్లిలో ఒక్కో కుటుంబానికి ఐదారు లక్షల రూపాయల నష్టం జరిగినందున ప్రభుత్వం వెంటనే ఆ గ్రామస్తులకు సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెంపొందించాలి

**జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి**



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి శనివారం సందర్శించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యంను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులకు సైన్స్ పై ప్రశ్నలను అడిగి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. మండల స్థాయిలో తొలిమెట్టు శిక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న తెలుగు, గణితం, ఇంగ్లీష్ సబ్జెక్ట్ లపై ఉపాధ్యాయుల శిక్షణా తరగతులును జిల్లావిద్యాశాఖాధికారి డి.వాసంతి పరిశీలించారు. ఉపాద్యాయులు ఈ తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించి ప్రైవేటుకు దీటుగా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తొలిమెట్టు కోర్సు ఇంచార్జి డైరెక్టర్ ఎం.పాపమ్మ, చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కె.రజిని, కేజీబీవీ ఇంచార్జి ఎస్.ఓ.తేజశ్విని, స్టేట్ రిసోర్స్ పర్సన్ బి.రాయపురెడ్డి, మండల రిసోర్సు పర్సన్ లు సుధాకర్ రెడ్డి, సాంబయ్య, రవి, ప్రతాప్, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, మల్లయ్య, సూరయ్య, మంజులా రాణి, ఝాన్సీ రాణి, అనిల్ కుమార్, హరి, విజేందర్, రమేష్, తిరుపతి రెడ్డి, హమీద బాను, పావని, రజిత, కుమారస్వామి, అజాం, వీరన్న, శ్రీహరి, ఈర్యా, ఎంఆర్ సీసీ సిబ్బంది అశోక్, సీఆర్పీ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలే పిల్లలకు శ్రీరామరక్ష : సర్పంచ్ తప్పేట రమేష్



**వరంగల్ వాయిస్, చెనారావుపేట :** తల్లి పాలు తీసుకోవడం వల్లనే పిల్లులు ఆరోగ్యకరంగా పెరుగుతారని లింగాపురం సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు. లింగాపురం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన నవజాత శిశువు నుంచి మొదలుకొని మొదటి ఆరు నెలలు క్రమం తప్పకుండా తల్లి పాలు ఇవ్వాలన్నారు. అప్పుడే బిడ్డకు సరిపడే పోషకాలు అంది వ్యాధి నిరోధకాలు పుష్కళంగా వృద్ధి చెందుతాయన్నారు. అలాగే పిల్లలకు అక్షరభ్యాసం, అన్నప్రాసన చేయడం జరిగింది. అనంతరం కోడిగుడ్లు, బాలామృతాన్ని పంచారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ విద్య, సూపర్వైజర్ రాధ, ప్రధానోపాధ్యాయులు రవీందర్, రాజసులోచన, అంగన్వాడీలు ఊర్మిళ, హేమలత, ఆశవర్కర్స్ సంధ్య, అరుణ, మహిళలు పాల్గొన్నారు.



# 13న చలో కోరుట్ల..

## రాజకీయ యుద్ధభేరి గోడపత్రిక ఆవిష్కరణ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎక్కువ త్యాగాలు చేసి అత్యధికంగా నష్టపోయింది పద్మశాలీయులు అయినప్పటికీ వారికి ఎక్కడా సముచిత స్థానం లభించడం లేదని పలువురు వక్తలు ఆరోపించారు. రాష్ట్రంలో పద్మశాలీలకు జరుగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను రూపుమాపేందుకు పద్మశాలి ముద్దుబిడ్డలు నడుం బిగించి కదం తొక్కాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని, మనమంతా సంఘటితమై మన హక్కులు మనమే సాధించుకోవాలని పిలుపునిచ్చారు. వరంగల్ కొత్తవాడ పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ సంఘ భవనంలో బల్నెశరత్ పద్మశాలి ఆధ్వర్యంలో చలో కోరుట్ల.. రాజకీయ యుద్ధభేరి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఇట్టి సమావేశంలో టీఆర్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ దామాషా ప్రకారం పద్మశాలీలు అసెంబ్లీలో కనీసం 10 మందికి పైగా ఎమ్మెల్యేలు, కౌన్సిల్లో ఐదుగురు, పార్లమెంట్లో ముగ్గురు సభ్యులు ఉండి తీరాలన్నారు. అదేవిధంగా రాజ్యసభ సభ్యుడిగా పద్మశాలీలకు స్థానం కల్పించాలన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వార్డ్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్ లు ఉండే విధంగా రాజకీయ నాయకుల మీద మన బలం మన బలగం మనమందరం కలిసి ఒత్తిడి తీసుకురావాలని సమావేశంలో తీర్మానం చేశారు. అదే విధంగా ఈనెల 13న ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు 33 జిల్లాల నుంచి కనీసం జిల్లాకు మూడు వేల మందితో చలో కోరుట్లకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈగ మల్లేశం, కుసుమ సతీష్, గుండేటి నరేంద్ర కుమార్, వేముల శ్రీనివాస్, బేతి అశోక్ బాబు, చిప్ప వెంకటేశ్వర్లు, భాస్కర్, బిట్ల రవీందర్, బసని చంద్రప్రకాష్, కూరపాటి సుదర్శన్, వన్నాల వెంకటరమణ, ఎలుగం సత్యనారాయణ, ఆడెపు నగేష్, వెలుగొండ రవి, పోతన వెంకట్, కూరపాటి సంపత్, రమేష్, మండల శంకర్, రాందేవ్, గజ్జల లింగమూర్తి, వేముల బాలరాజు, బూర మల్లేశం, శ్రీనివాసు, బైరి శ్రీనివాస్, ఆశమ్మ పాల్గొన్నారు.

# జీపీఎఫ్ సమస్యలను పరిష్కరించాలి

## జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ హనుమకొండ, వరంగల్ జిల్లాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సాధారణ భవిష్య నిధి (జీపీఎఫ్) ఖాతాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం హనుమకొండ జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శులు రావుల రమేష్, కడారి బోగేశ్వర్ మాట్లాడుతూ జీపీఎఫ్ ఖాతాలపై ఉన్న ఆర్థిక ఆంక్షలను ప్రభుత్వం వెంటనే తొలగించి, పెండింగులో ఉన్న లోన్లు, పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్స్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు సంబంధించిన వివిధ రకాల లోన్ల బిల్లులు నెలల తరబడి ఈకుబేర్ లో మూలుగుతున్నాయని ఆశేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జెడ్పీ జీపీఎఫ్ ఖాతాలలో మిస్సింగ్ క్రెడిట్ గా ఉన్న సుమారు రూ.1000 కోట్లను సరిచేసి ఉపాధ్యాయ ఖాతాలో జమ చేయాలన్నారు. జీపీఎఫ్ ఖాతాదారులకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.2,741 కోట్ల వడ్డీని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ నిరసన ప్రదర్శనలో టీపీటీఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్యాల రఘుపతి, గొడిశాల సత్యనారాయణ, జి.వెంకటేశ్వర్లు, పూజారి మనోజ్, సీనియర్ నాయకులు నటరాజ్, బిల్లా సుబ్బారావు, రాజేందర్ జిల్లా, మండలాల నాయకులు చంద్రగిరి లక్ష్మయ్య, జె.స్వామి, బైరి స్వామి, కుమారస్వామి, సదయ్య, కొమురయ్య, పాలకుర్తి సదానందం, అశోక్, వీరభద్రం, చక్రునాయక్, భాస్కర్, అన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ పోచారంను కలిసిన టీఎన్‌జీఓస్ నేతలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** టీఎన్ జీఓస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్ అధ్వర్యంలో హనుమకొండ జిల్లా టీఎన్ జీఓస్ నాయకులు శనివారం శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్, క్రీడా టూరిజం శాఖ మాత్యులు శ్రీనివాస్ గౌడ్ ను అసెంబ్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ జీఓస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు శనిగరపు శ్యామ్ సుందర్, భూక్యా రాము నాయక్, లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూరు సర్కిల్ పరిధిలోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యానికి, ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లకు తొర్రూర్ డీఎస్పి జి.వెంకటేశ్వర్ బాబు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ, ఎంఈఓ బి.రాము, తొర్రూర్ సర్కిల్ ఎస్ఐలు జి.సతీష్, సీహెచ్ రమేష్, కె.జగదీష్, క్రాంతి, బి.రాజుతోపాటు ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు లిటిల్ ఫ్లవర్ దేవేందర్ రెడ్డి, రమేష్, జయప్రకాష్, ప్రైవేట్ స్కూల్ డ్రైవర్లు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి తొర్రూర్ డీఎస్పి వెంకటేశ్వర్ బాబు మాట్లాడుతూ ఇటీవల కేసముద్రం, దంతాలపల్లిలో జరిగిన ప్రమాదాలను గుర్తు చేస్తూ స్కూల్ యజమాన్యలు ప్రతి నెల క్రమం తప్పకుండా బస్ కండిషన్ చెక్ చేయించాలని, డ్రైవరు ఎట్టి పరిస్థితిలో ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, చిన్న చిన్న రిపేర్లను వెంటనే చేయించాలని, స్కూల్ బస్ డ్రైవర్ కి అప్పగించినప్పుడు అతను తాగి ఉన్నాడా లేదా అని చేసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జీపీ కార్మికుల సమ్మెకు సంఘీభావం



**వరంగల్ వాయిస్, జనగామ :** దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 31వ రోజుకు చేరుకున్నది. అందులో భాగంగానే ఈ రోజు సీఐటీయూ దేవరుప్పుల మండల ప్రధాన కార్యదర్శి సంఘీ కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా దేవరుప్పుల మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల భవన నిర్మాణ సంఘం మండల అధ్యక్షుడు మొలుగూరి సోమన్న, ఇన్చార్జి బలువుల శ్రీనివాస్, సలహాదారుడు అయ్యవారి రామన్న, ప్రధాన కార్యదర్శి శోభన్ బాబు, సభ్యులు వేల్పుల ఐలయ్య, నర్సయ్య, శేఖర్, చంద్రయ్య, చింత శీను, లింగాల యాదగిరి, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

## ఆ స్కూల్‌ని వెంటనే సీజ్ చేయాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రవితేజ డిమాండ్



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థి నాయకులపై బెదిరింపులకు దిగి దాడికి యత్నించిన ఇండియన్ హై స్కూల్ చైర్మన్ సోను రమేశ్, ప్రిన్సిపల్ తిరుపతిపై కేసు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ డిమాండ్ చేశారు. హసన్ పర్తి మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ఇండియన్ హై స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ ఇండియన్ హై స్కూల్ (డేస్) పాఠశాల భవనానికి ఎలాంటి అనుమతి లేదని ఆరోపించారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముంజ పూర్ణ, రాజు గౌడ్, కుక్కల మహేష్, లోకేష్, చెందు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తహసీల్దార్‌కు సన్మానం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ మండల నూతన తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎండి ఇక్బాల్ ను టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం కలిసి శాలువాతో సన్మానించి బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచన రవీందర్, సందెల లాజర్, ఆకోజు జగన్నాథ చారి, కోకిల యాకూబ్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు మాన్యం సిద్దయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ కు శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ లైబ్రరీ సూపరింటెండెంట్ ఎస్.రమేష్, రాజు, రమేష్ పాల్గొన్నారు.









# పుష్ప వర్సెస్ దేవర

## వచ్చే వేసవిలో విడుదలకు సన్నాహాలు

ఇద్దరు సూపర్ హీరోల సినిమాలు పోటీపడి విడుదలవుతుంటే... అభిమానుకలు పండగే. వచ్చే వేసవి లక్ష్యంగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ , ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ల చిత్రాలు పోటీ పడబోతున్నట్లుగా తాజాగా టాలీవుడ్ సర్కిల్స్‌లో వార్తలు చక్కర్లు కొడుతోన్నాయి. ఈ వార్త మెగా, నందమూరి ఫ్యాన్స్‌కి సందడిచేసేదిగా ఉంది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో 'పుష్ప2' ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది. అలాగే ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతోన్న 'దేవర' చిత్రం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. ఈ సినిమా కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా మేకర్స్ తీసుకున్నారు. దీంతో ఈ రెండు చిత్రాలు ఒకే నెలలో వస్తున్నాయనే న్యూస్.. ఇప్పుడు ఇండస్ట్రీని షేక్ చేస్తోంది. 2024 ఏప్రిల్ 5న 'దేవర' ఆగమనం ఉంటుందని ఆల్రెడీ ప్రకటించేశారు కూడా. అల్లు అర్జున్ 'పుష్ప2' కూడా అదే టైమ్‌లో ఒకటి లేదా రెండు వారాల గ్యాప్‌తో థియేటర్లలోకి వచ్చే అవకాశం ఉందనేలా ప్రస్తుతం టాక్ నడుస్తుండటంతో.. సోషల్ మీడియాలో 'పుష్పరాజ్' వర్సెస్ 'దేవర'.. 'చూసుకుందాం'.. అనేలా ఇరు హీరోల ఫ్యాన్స్ ఆసక్తికరంగా చర్చలు కొనసాగిస్తున్నారు. 'పుష్ప' సినిమా అల్లు అర్జున్‌కి ఇంటర్నేషనల్ క్రేజ్ వచ్చేలా చేసిందీ చిత్రం. దీంతో ఈ సీక్వెల్‌పై భారీగా అంచనాలు పెరిగిపోయాయి. ఆ అంచనాలకు తగ్గట్టే.. ఈ సీక్వెల్‌ను సుకుమార్ అంతే భారీగా తెరకెక్కిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఇటీవల వచ్చిన 'వేర్ ఈజ్ పుష్ప' వీడియో కూడా ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌ను డబుల్ చేసింది. రష్మిక మందన్నను ఈసారి ఎలా చూపిస్తారో అనే క్యూరియాసిటీ, ఈ పార్ట్‌లో భన్వర్ సింగ్ షెకావత్ రోల్ ఎలా డిజైన్ చేస్తున్నారో అనే ఎగ్జయిట్‌మెంట్.. అన్నీ ఒకవైపు అయితే.. 'పుష్పరాజ్'గా బన్నీ ఏ రేంజ్‌లో చెలరేగనున్నాడో అనేది.. ఈ సినిమా గురించి నిత్యం మాట్లాడుకునేలా చేస్తోంది. ఇక 'దేవర' సినిమా కోసం ఎన్టీఆర్ ఏ విధంగా కసరత్తులు చేస్తున్నారో.. కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో దర్శనమిస్తూనే ఉన్నాయి. ఈ సినిమాకు సంబంధించి విడుదలైన వీడియో గ్లింప్స్‌తో.. ఇందులో రాక్షసులను భయపెట్టే యోధుడిగా యంగ్ టైగర్ కనిపించబోతున్నారనే విషయం తెలుస్తోంది. దర్శకుడు కొరటాలకు కూడా ఈ సినిమా ఎంతో కీలకం. అలాగే బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ టాలీవుడ్ అరంగేట్రం చేస్తున్న సినిమా కావడంతో పాటు.. భారీ బ్జడెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. 'ఆర్ఆర్ఆర్'తో వచ్చిన క్రేజ్‌ని అందుకునే విధంగా.. ఈ సినిమా రూపుదిద్దుకుంటుందనే వార్తలు.. నందమూరి ఫ్యాన్స్‌కి యమా కిక్కిస్తున్నాయి.







## బాగా డిజైన్ చేశారు..

బాలీవుడ్ భామ కియారా అద్వానీ ప్రస్తుతం తెలుగులో రాంచరణ్ తో గేమ్ ఛేంజర్‌లో నటిస్తోన్నది. స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి కియారా అద్వానీ ఇటీవలే ఓ ఇంట్రెస్టింగ్ చెప్పి.. మూవీ లవర్స్‌లో జోష్ నింపింది. టీం అంతా కలిసి ఈ సినిమాను రెండేళ్ల నుంచి షూట్ చేస్తుంది. 2023 చివరికల్లా సినిమా పూర్తవుతుందని చిత్రయూనిట్ ఆశిస్తోంది. రాంచరణ్ తనకు ప్రియమైన స్నేహితుడని, శంకర్ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని చెప్పింది. గేమ్ ఛేంజర్ చాలా బాగా డిజైన్ చేశారు. ఈ సినిమా కోసం నా వేళ్లు వంకర పోయాయంటే అర్థం చేసుకోండి. ప్రతీ ఒక్కరి అంచనాలకు మించి సినిమా ఉంటుంది. మేమంతా అహర్నిశలు చెమటోడ్చి పనిచేశామంటూ చెప్పకొచ్చింది. ఈ ఒక్క అప్‌డేట్‌తో సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు బొనాంజా గిఫ్ట్ అందబోతుందని క్లారిటీ ఇచ్చేసింది కియారా అద్వానీ. ఆర్‌సి 15 ప్రాజెక్టుగా వస్తోన్న గేమ్ ఛేంజర్ ఫస్ట్ లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న గేమ్ ఛేంజర్‌లో బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్ విలన్‌గా నటిస్తుండగా.. రాజోలు బ్యూటీ అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, సముద్రఖని, నవీన్ చంద్ర, జయరాయ్, సునీల్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## బ్రో డాడీలో సెకండ్ హీరోగా శర్వానంద్

కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కాల్సిన 'బ్రో డాడీ' రీమేక్‌కు సంబంధించి రెండో హీరో విషయంలో కొన్ని రోజులుగా వార్తలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో చిరంజీవికి కుమారుడిగా యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డ నటించబోతున్నట్లుగా మొదటి నుంచి వార్తలు వినబడుతూనే ఉన్నాయి. కానీ, సిద్దు ఆ పాత్రలో చేయనని చెప్పడంతో.. ఆ ప్లేస్‌లో శర్వానంద్‌ని ఓకే చేసినట్లుగా టాక్ వినబడుతోంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా మెహర్ రమేష్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'భోళా శంకర్'. ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. ఆగస్ట్ 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రమోషన్ కార్యక్రమాలు కూడా యమా జోరుగా నిర్వహిస్తున్నారు. అయితే ఈ సినిమా తర్వాత మెగాస్టార్ చిరంజీవి రెండు సినిమాలకు ఓకే చెప్పినట్లుగా వార్తలు వినబడుతున్నాయి. అందులో ఒకటి కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో 'బ్రో డాడీ' రీమేక్ కాగా.. రెండోవది 'బింబిసార' దర్శకుడు వశిష్ఠ దర్శకత్వంలో ఉండబోతుందనేలా టాక్ నడుస్తుంది. అయితే కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కాల్సిన 'బ్రో డాడీ' రీమేక్‌కు సంబంధించి రెండో హీరో విషయంలో కొన్ని రోజులుగా వార్తలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఇప్పుడా ప్లేస్‌లో మరో యంగ్ హీరో పేరు యాడయింది. ఆ హీరో మరెవరో కాదు శర్వానంద్ . శర్వానంద్‌కి మెగా ఫ్యామిలీతో మంచి బాండింగ్ ఉన్న విషయం తెలియంది కాదు. రామ్ చరణ్ , శర్వానంద్ మంచి స్నేహితులు. చిరంజీవి కూడా పలు సందర్భాలలో శర్వా నా బిడ్డలాంటి వాడని ప్రకటించారు. మా ఇంట్లోనే పెరిగాడని కూడా అన్నారు. 'బ్రో డాడీ' రీమేక్‌లో చిరంజీవి కుమారుడి పాత్రలో శర్వానంద్ దాదాపు ఖరారు అయినట్లే అని తాజాగా ఓ వార్త టాలీవుడ్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజైన ఆగస్ట్ 22న ఈ సినిమాని అధికారికంగా ప్రకటించబోతున్నట్లుగా సమాచారం.



# ఘనంగా నన్నపనేని జన్మదిన వేడుకలు

**భద్రకాళి, వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**అసెంబ్లీ ప్రాంగణంలో కేటీఆర్ ఆశీర్వాదం**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ లోని అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉదయమే ఆనందోత్సవాలతో కుటుంబసభ్యుల నడుమ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, 32వ డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, జయ మహేష్, ఎండి హమ్మద్, ఉప్పుల రాకేష్, అచ్చ విక్రమ్ వర్మ రూపొందించిన పాటలను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. జన్మదినం సందర్భంగా బట్టలబజార్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలోనే 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పన నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ తరలి వెళ్లారు.



## పేదల పెన్నిధి నరేందర్



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న పేదల పెన్నిధి తూర్పు శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ అని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కొనియాడారు. శనివారం ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్ ఆధ్వర్యంలో ఉర్సు సీఆర్ సీ భవన్ లో మరుపల్ల రవి కేక్ కట్ చేసి పండ్లను పంచి పెట్టారు. అనంతరం మంకీ ఫుడ్ కోర్ట్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వనం కుమార్, సీఓ సునీత, నాయకులు వగిలిశెట్టి అనిల్ కుమార్, కోరే కృష్ణ, ఆవునూరి రాంమ్మూర్తి, మరుపల్ల గౌతమ్, వంగరి సురేష్, అవునూరి రామన్న, కుండే రాజు, తవుటం నరసింహ, వహీదా, ఆవునూరి సునీత, వగిలి శెట్టి సంజీవ్, దూడ బాల కొమురెల్లి, పసునూరి నాగరాజు, వెల్పుగొండ నర్సింగం, పోగుల రాజు, అస్మ, రేష్మ, చిలుపూరి రాజు, వెంకటచారి పాల్గొన్నారు.

### 22వ డివిజన్‌లో..



నగరంలోని పోచమ్మ మైదాన్ సెంటర్ లో 22వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మావురపు గీత విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివ, డివిజన్ నాయకులు జన్ను ప్రమోద్, జూపాక సురేష్, రొయ్యల పావని, ఎండి ఇంతియాజ్, జన్ను ప్రకాశం, కుమార్, ప్రభు, పురుషోత్తం, వంశీ, సురేష్, ప్రశాంత్, సుధాకర్, యాకూబ్, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### 20వ డివిజన్‌లో..



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కాశిబుగ్గలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు ఇగ్బాల్ అధ్యక్షతన నన్నపునేని నరేందర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిమ్మని సంతోష్, తోట బాలరాజు, కందికొండ రాజేందర్, బుర్ర నటరాజ్, పెండ్యాల కొమురయ్య, కుసుమ సారంగపాణి, బాల మోహన్, పెండ్యాల స్వరాజ్, చిర్ర అభిషేక్, బొద్దుల కుమార్, సబ్బాని, శ్రీను, బొచ్చు మహేష్, గొర్రె ప్రశాంత్, కట్కూరి సాయి రెడ్డి, కిరణ్, సింగారం దయాకర్, రేనుకుంట్ల కవిత, కనుగంటి పవన్, లింగయ్య, కిన్నెర, రంజిత్, వెంకట్, ఎండి హైమద్, మహుమూద్ తదితరులు పాల్గొన్నారు

### 19వ డివిజన్‌లో..



నన్నపునేని నరేందర్ జన్మదినం సందర్భంగా నగరంలోని 19వ డివిజన్ కాశిబుగ్గ చౌరస్తాలో వేముల నాగరాజు ఆధ్వర్యంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణ లత భాస్కర్ చేతుల మీదుగా కేకు కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బోట్ల సదానందం, ఆర్టీఏ సభ్యులు గోరంటల మనోహర్, డివిజన్ అధ్యక్షులు ఈటల ఉమా మహేందర్, దుబ్బ శ్రీనివాస్, పల్లకొండ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే చల్లా**



**వరంగల్ వాయిస్, పరకాల :** గ్రామాల్లో పనిచేస్తున్న వీవోఏలకు గౌరవ వేతనం రూ.10వేలు ఇవ్వాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు మూడో రోజైన శనివారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చల్లా ధర్మారెడ్డి పలు అంశాలపై మాట్లాడారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేసినట్లుగానే.. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న హెూంగార్డులు, సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని కోరారు. గ్రామాల్లో ఆశా వర్కర్ల కృషి ఎంతో ఉందని, వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు.

## గొర్లు ఎక్కడికిపాయే..

**బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సతీష్**



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** వర్ధన్నపేట గొల్ల కురుమలకు కేటాయిస్తామన్న గొర్లు ఎక్కడికి పోయాయని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జడ సతీష్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం మాటలు నమ్మి గొల్ల కురుమలు అప్పులు చేసి డీడీలు కట్టి నెలలు గడుస్తున్నా గొర్ల జాడ కనిపించడంలేదని ఆరోపించారు. అప్పులు తెచ్చిన డబ్బులకు మిత్తీలు కడుతూ గోర్ల కురుమలు మరింత నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేము కట్టిన డీడీ డబ్బులను ఉద్యోగుల జీతాలకు ఖర్చుచేసిన ప్రభుత్వం నేడు చేతులేత్తేసిందని మండి పడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే గొర్ల యూనిట్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** చలో హైదరాబాద్ కార్మిక గర్జనకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ నుంచి వ్యాన్ లో తరలి వెళుతున్న ఇఫ్టూ నాయకులు, కార్యకర్తలను పాలకుర్తి పోలీసులు నిలిపివేయడం అప్రజాస్వామికమని ప్రగతిశీల యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఇరుగు అనిల్ ఆరోపించారు. చాలీ, చాలని జీతాలతో కాలం వెల్లదీస్తున్న సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజెప్పేందుకు సిద్ధమైన వారిని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు.

**ది పికిల్స్ స్టోరీ**

అన్ని రకముల పచ్చలు, పొడులు మరియు పులిహోరలు చేయబడును

**మాంసహారము**
1. చికెన్ బోన్‌లెస్ - రూ. 1300/-KG
2. చికెన్ విత్ బోన్ - రూ. 1100/-KG
3. మటన్ - రూ. 1600/-KG
4. మటన్ కీమా - రూ. 1600/-KG
5. చేప - రూ. 1500/-KG
6. రొయ్యలు రూ. 1600/-KG

**కారం పొడులు** (250gm)
1. వెల్లుల్లి కారంపొడి - రూ. 250/-KG
2. కాకరకాయ కారం పొడి - రూ. 250/-KG
3. కరివెపాకు కారం పొడి - రూ. 250/-KG
4. మునగాకు కారం పొడి- రూ. 250/-KG
5. చెన్నెంగి కారంపొడి - రూ. 250/-KG

**కూరగాయలు**
1. టమాట - రూ. 500/-KG
2. మామిడి (వేసవి కాలంలో)
3. నిమ్మకాయ - రూ. 700/-KG
4. గోంగూర - రూ. 500/-KG
5. పూదిన - రూ. 500/-KG
6. చింతకాయ - రూ. 600/-KG
7. వెల్లుల్లి - రూ. 500/-KG
8. మునగకాయ - రూ. 400/-KG
9. చెన్నేంగి - రూ. 400/-KG
10. ఉసిరికాయ - రూ. 600/-KG
11. అల్లం - రూ. 500/-KG

**పులి హోర పులుసు** (250gm)
1. చింతపండు పులిహోర - రూ. 300/-KG
2. నిమ్మకాయ పులిహోర - రూ. 200/-KG
3. మామిడికాయ పులిహోర (వేసవి కాలంలో)

We prepare Pickles on Order
Homemade Pickles makes you feel like Home
WhatsApp & Cell
88861 10011
Delivers at Your Door Step

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com